నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

బుధవారం అక్టోబర్ 9, 2024

ఎంపీలను కలిసిన దసరా ఉత్సవ కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఉర్సు కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మంగళవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలను కలిసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీలు కడియం కావ్య, వద్ది రాజు రవిచంద్ర మాట్లా డుతూ తెలంగాణలో బతుకమ్మ అతిపెద్ద పండగ అని, మహిళలు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో బతు కమ్మను ఆడి సద్దుల బతుకమ్మ రోజున నిమజ్జనం చేస్తారన్నారు. రంగలీల మైదానం వద్ద జరిగే దసరా ఉత్సవాలు దేశంలోనే అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. ఉత్సవాలకు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఉత్సవాలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఎంపీలను కలిసిన వారిలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నాగపురి సంజయ్‌బాబు, మేడిది మధుసూదన్ కోశాధికారి మండ వెంకన్నగౌడ్, వెలిదే శివమూర్తి ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, నాగపురి రంజిత్‌గౌడ్, పొగాకు సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు ప్రతినిధులు వాసు, అజయ్, అఖిల్, అశోక్, మహేష్, శ్రీను, గోవర్ధన్, వేణు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రానికి చెందిన బొజ్జ పద్మ భర్త అంద్రు నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పద్మ భర్త మృతి చెందడంతో తనతో చిన్ననాడు చదువుకున్న తోటి స్నేహితులు ఆమెకు అండగా నిలిచారు. చెన్నా రావుపేట ప్రభుత్వ పాఠశాలలో 1994-1995 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు మిత్రురాలు మంగళవారం పద్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాల 1994-1995పదో తరగతి బ్యాచ్ మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా షమీం ఎన్నిక

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ గ్రేటర్ పరిధి 25వ డివిజన్ పాపయపేట చమన్‌లోని సీపీఐ(ఎం) శాఖ 7వ మహాసభ నిర్వహించారు. ఈ శాఖ మహాసభకు అధ్యక్షతగ గౌసియా వహించగా, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్ హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు పాలకవర్గాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం షమీం శాఖ కార్యదర్శిగా తిరిగి ఏక గ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానియా, కాజాబేగం, ముంతాజ్, ఐషా, రేష్మ జైబు, కమురున్నిసా, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటరత్నం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల బదిలీపై వచ్చి ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎక్కడ భంగం కలుగకుండా చూసుకుంటానని తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎవరికైనా అన్యాయం జరిగితే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

బతుకమ్మ రోడ్డుకు మరమ్మత్తులు

నవతెలంగాణ కాశిబుగ్గ



14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మంగళవారం బతుకమ్మ ఆటస్థలనికి వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. కోటిలింగాల గుడి నుండి బతుకమ్మ ఆట స్థలానికి వెళ్లే దారి గుంతల మయంగా ఉండటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే నాగరాజు దష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళవారం జెసిబితో రోడ్డును చదును చేయించారు. ఈ కార్యక్రమంలో మాజి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఎన్టీఆర్ నగర్ అభివద్ధి కమిటీ ప్రతినిధులు కొత్తపల్లి యాదగిరి, పల్లెపాటి రమేష్‌రెడ్డి యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

తహసిల్దార్ ఫణి కుమార్


నవతెలంగాణ-చెన్నారావుపేట



సద్దుల బతుకమ్మ, దసరా పండగలను ప్రశాంతంగా జరుకోవాలని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాలపై గ్రామాల స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో, బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రదేశాల వద్ద లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎంపీడీవో నల్లా శ్రీవాణి, ఎస్ఐ రాజేష్‌రెడ్డి, ఎంపీఓ అంబటి శ్రీధర్ రాజు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు మంగీలాల్, మంజిలాల్, రాధిక, పంచాయతీ కార్యదర్శులు చేరాలు, రాజ్‌కుమార్, రాజు, నిట్టు, వికాస్, అవినాష్, మహేష్, ఉష, మమత, జ్యోతి, స్వరాజ్యం, అనిత, శ్యాం ప్రసాద్, శ్యామ్, శ్రీనాథ్, రంజిత్, నరసింహ రాములు, రవి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీకి పార్థివదేహం అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ నగరంలోని కొత్త వాడ ప్రాంతానికి చెందిన విష్ణు దాసు గోపాల్‌రావు (65) అనారోగ్యంతో ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మరణించారు. కుటుంబ సభ్యులు అంగీకారంతో తెలంగాణ నేత్ర అవయవ శరీరధాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేసి గోపాల్‌రావు పార్థివదేహాన్ని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్ అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ స్రవంతి, సిబ్బంది ప్రేమ్‌కుమార్, యాదగిరి, సతీష్ లకు పార్థివ దేహాన్ని అప్పగించారు. ఈసందర్భంగా అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ గోపాల్ రావు తాను మరణిస్తూ మరో ఇద్దరు అందులకు చూపుని ఇవ్వడంతో పాటు ఆయన పార్థివ దేహం మెడికల్ విద్యార్థులకు వైద్య విద్యతో పాటు శాస్త్ర పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గోపాలరావు కుటుంబ సభ్యులు, బంధువులు రామ్మోహన్ రావు, వెంకటేశ్వర రావు, శంకర మూర్తి, పద్మ, అసోసియేషన్ ప్రతినిధులు రాజమౌళి, శంకర్ రావు యాదవ్, మోహినుద్దీన్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన జన సమితి పార్టీ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎస్సైని మంగళ వారం తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గం ఇంచార్జ్ ఎలిశాల రాజేష్, ప్రజా సంఘాల నాయకులు గడ్డల పూర్ణచందర్, మునుగుంట్ల సూరయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యమంలో బండౌతాపురం మాజీ సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గోధుమల రాములు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ టీం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఫౌండేషన్ తరపున 50కేజీల బియ్యం, 10కేజీల వంటనూనె అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు ఎస్ఆర్ఆర్ ఫౌండే షన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉంటామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ టీం సభ్యులు సుధాకర్, కొమ్మలగిరి రాము, దొమ్మటి మల్లికార్జున్, గోధుమల మధుసూదన్‌తో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల జోరు.. మద్యం ప్రియుల బేజార్

యథేచ్ఛగా కొనసాగుతున్న మద్యం షాపులు

జోరుగా సాగుతున్న జీరో దాందా...

కరువైన అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మారుమూల ప్రాంతాలైన నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట వరంగల్ తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. గతంతో పోలిస్తే ఆయా ప్రాంతాల్లో బెల్ట్ షాపుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. అనుమతులున్న మద్యం షాపుల కన్నా బెల్ట్ షాపులోనే అధిక ధరలకు మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని కిరాణ షాపుల్లో దాదాపుగా ఒక్కువ శాతం బెల్టుషాపులే ఉన్నాయి. కిరాణ షాపు పేరుతో బెల్టుషాపులను ఏర్పాటు చేసుకుని అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులు చిల్లు చేస్తున్నారు. దీన్ని పట్టించుకోవాల్సిన సంబంధింత ఎక్సైజ్ శాఖాధికారులు నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరించడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే బెల్టుషాపులను ప్రోత్సహించేది, వారికి మద్యం విచ్చలవిడిగా సరఫరా చేసేవారెవరో ఆ శాఖ అధికారులు తెలిసే జరుగుతుందన్న విషయం బహిరంగ రహస్యమే.

అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమా..?

జిల్లాలో బెల్ట్ షాపుల నిర్వహణ అధికమవుతున్న క్రమంలో ఇలాంటి షాపులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అధికారులు బెల్ట్ షాపులను మూసివేసే దిశగా పూర్తిస్థాయిలో కార్యచరణ ఎందుకు చేపట్టలేకపోతున్నరో అర్థం కాని



పరిస్థితులు నెలకొంటున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. బెల్ట్‌షాపుల అమ్మకాల జోరుతో సమీప ప్రాంతాల్లో మద్యం ప్రియులు జేబులు గుల్లా చేసుకుని బేజారవుతున్నారు. ఈ బెల్టుషాపుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో యువత కూడా వ్యసనాలకు పాల్పుతున్నట్టు తెలుస్తోంది. ఇదే గాక ఎప్పుడో ఓసారి మద్యం తాగేవారు సైతం కిరాణ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం లభిస్తుండటంతో రోజువారి ఖాతా వలే తాగి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకున్న పరిస్థితులు కూడా కొన్ని నెలకొని ఉన్నాయి. గ్రామాల్లో ఒకప్పుడు రెండు మూడు బెల్టుషాపులే ఉండేవి, కానీ రానురాను విచ్చలవిడిగా మద్యం షాపుల నుంచి ఖాతాపై బెల్టుషాపులకు డోలిడెలిరీ చేయడంతో ఒకే వాడలో రెండుమూడు షాపులు వెలుస్తున్న పరిస్థితులు కనబడుతూనే ఉన్నాయి. ఏదేమైనప్పటికీ జిల్లా ఉన్నతస్థాయి అధికారి కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసి బెల్టుషాపులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

బెల్ట్ షాపులను మూసివేయాలి : (అరురి కుమార్ కేవీపీఎస్)



బెల్ట్ షాపులు నిర్వాహకులపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టక పోవడం వల్లే విచ్చలవిడిగా కొనసా గుతున్నాయి. అయితే శాఖ కింది స్థాయి సిబ్బంది బెల్టు షాపుల నిర్వాహకులను ప్రోత్సహించడం వల్లే మద్యం ఏరులై పారుతోంది. వెంటనే బెల్టుషాపులు మూయించేలా జిల్లా ఉన్నతాధికారి చర్యలు చేపట్టాలి.

బెల్టుషాపుల్లో విచ్చలవిడి మద్యంతో కుటుంబాల్లో చిచ్చు : (బషీర్ కాశీబుగ్గ)



బెల్ట్‌షాప్ నిర్వాహకులు తమకేమీ కాదన్నట్టు అక్రమ మద్యం జోరుగా విక్రయిస్తుండటంతో మద్యం ప్రియులు తప్పతాగి ఇండల్లో గొడవలు పెట్టుకుంటున్నారు. దీంతో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. పిల్లలు చదువు సైతం కొనసాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇవే కాకుండా కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలకు చోటు చేసుకుంటున్నాయి. జనావాసాల మద్యం విచ్చలవిడి మద్యం అమ్మకాలతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గరవుతున్నారు. వెంటనే ఎక్సైజ్ శాఖ బెల్టుషాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రజా పోరాటాలు బలోపేతం చేయడమే 'జీవీ'కి మనమిచ్చే నివాళి

-గుర్రం వెంకటేశ్వర్లు 14వ వర్థంతి సభలో

ములుగు జిల్లా కార్యదర్శి

తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం






పేదలు, కార్మికులు, కూలీల పక్షాన ప్రజా పోరాటాలు బలోపేతం చేయడమే గుర్రం వెంకటేశ్వర్లుకు మనమిచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జీవీ 14వ వర్ధంతి సభ గ్యానం వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలను ఎప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటుందన్నారు. జీవీ మనలో లేనప్పటికీ 14ఏండ్లుగా ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటుంన్నామన్నారు. ఎక్కడో ప్రకాశం జిల్లాలో పుట్టి వ్యవసాయ పనుల నిమిత్తం వెంకటాపురం మండలం వచ్చి ఏజెన్సీలో కూలీలు, పేదల హక్కుల సాధన కోసం సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాలకు ఆకర్షితుడయ్యారని అన్నారు. పార్టీ పెట్టిన షరతుల కోసం తన వ్యాపారాలను పక్కన పెట్టి పార్టీ ఎదుగుదల కోసం కష్ట పడ్డ వ్యక్తి 'గుర్రం' అని గుర్తు చేశారు. ప్రతీ కార్యకర్త పేదల పక్షాన పోరాడిన నాడే జీవీకి మనమిచ్చే నివాళి అన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న జీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను మాజీ జెడ్పీటీసీ వంకా రాములు ఆవిష్కరించారు. జీవీ సోదరుడు గుర్రం పుల్లారావు, చిద్విలాస్, చరిష్మా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు నివాళులర్పించారు. అనంతరం స్థూపం వద్ద నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, దావూద్, నాయకులు ఆదినారాయణ, చారి, హర్ష వర్ధన్, నాగేశ్వరరావు, రాము,విజయ్, మాణిక్యం, పోశాలు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

కాలిబపోయిన రిజిస్టర్లు, ప్రజాపాలన దరఖాస్తులు, ఫర్నీచర్

నవతెలంగాణ-నెక్కొండ





ప్రమాదవశాత్తు గ్రామపంచాయతీ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలతో కార్యాలయంలోని విలువైన దస్త్రాలు, ఫైళ్లు, రికార్డులు, రిజిస్టర్లు, ప్రజాపాలన దరఖాస్తులు, జాబ్‌కార్డులు కాలి బూడిదయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... నెక్కొండ మండలం పనికర గ్రామపంచాయతీలో మధ్యాహ్నం చోటు చేసుకున్న షార్ట్ సర్క్యూట్ వల్ల గ్రామపంచాయతీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికంగా ఉన్న భవాని మాలాదారులు, స్థానికులు మంటలను అదుపు చేశారు. షాట్ సర్క్యూట్ వల్లబీరువాలోని గ్రామపంచాయతీ రికార్డులు, ఉపాధి హామీ రిజిస్టర్లు, ప్రజా పాలన దరఖాస్తులు, రసీదు పుస్తకాలు, జాబ్ కార్డులు, ఫర్నిచర్, కుర్చీలు కాలిపోయాయి. సంఘటన స్థలాన్ని ఎంపీడీవో దయాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేందర్ ఘటన స్థలాన్ని సందర్శించి షార్ట్ సర్క్యూట్ గల కారణాలపై ఆరా తీసి పంచనామా చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో అమీన్‌పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఇన్చార్జి భాద్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీలో జరిగిన షార్ట్ సర్క్యూట్‌కి ఎంత నష్టం జరిగిందని అధి కారులు అంచనా వేస్తున్నారు. సంఘటన జరిగిన సమయంలో గ్రామ పంచాయతీ కార్యా లయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.



సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన రైతు రుణమాఫీలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా త్వరగా పరిష్కరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బ్యాంకర్లకు పలు సూచనలు చేశారు. మంగళవారం హన్మకొండలోని ఆయన నివాసంలో పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్‌కుమార్, ఐఒబి బ్యాంక్ మేనేజర్ విశ్వేష్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే చర్చలు జరిపారు. రైతు రుణమాఫీ వివరాలు తెలుసుకుని, రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించి ఋణమాఫీ పక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్ గ్రామపంచాయతీ పరిధిలోని లింగంపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు మంగళవారం ఎంపీడీఓ శంకర్‌నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కరమైన సదుపాయాలు పొందేందుకు మా ప్రాంతవాసులు పలు ఇబ్బందులు పడుతున్నారని, ఏనుగల్‌లో వున్న గ్రామ పంచాయతీ, వెటర్నరీ ఆస్పత్రి, గ్రంథాలయం, ఆరోగ్య ఉప కేంద్రం తదితర ప్రభుత్వ కార్యాల యాలు దూరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి వారధిగా వున్న మండల అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మాసాని రవీందర్, భాస్కర్, ప్రభాకర్, నిత్యానంద, రాజు, రామకష్ణ, సుధాకర్, కమల్ హాసన్, మహేందర్, స్వామి పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట



యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమతండా గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బోడ నరసింహ, కంచ ప్రభాకర్, భూక్య శంకర్, బానోతు మంగీలాల్, భూక్య భాస్కర్, అమతండా మాజీ ఉపసర్పంచ్, బానోతు వెంకన్న, బోడ దస్సింగ్, ప్రవీణ్, మేడి సంతోష్, బాలు, హరి, రాంసింగ్, రాజు, పాపయ్యపేట, అమతండా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్యామ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన మంతెన సందీప్ ఇటీవల మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా ఆయన కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సందర్శించి, పరామర్శించి ఓదార్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, బీరెల్లి మాజీ సర్పంచ్ జాజ చంద్రం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి మృతుని దశదినకర్మకు రూ.10వేల నగదు, బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంతెన సందీప్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు నూశెట్టి రమేష్, సీనియర్ నాయకులు సాయిరి లక్ష్మీనరసయ్య, గడదాసు దేవయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు దాయ రోశయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి బందెల తిరుపతి, నాయకులు బాగే రాములు, మోరే నర్సింగరావు అన్నల కిషోర్, కాలేశ్వరం నర్సింగరావు, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు నూశెట్టి రాము, కిషోర్, మధు బాబు, నాగమణి, మాజీ సర్పంచ్ సరిత రమేశ్ పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వెంకటాపురం



స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ చేతుల మీదుగా కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. మండలంలోని అర్హులైన 10మందికి ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, మండల అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విద్యుత్ ఏఈ జోగానంద్

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ మంగళవారం తెలిపారు.33 కెవిలో విద్యుత్ మరమ్మత్తుల దష్ట్యా ఉదయం 8:30 గంటల నుండి 10 గంటల వరకు అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

సైకిల్‌ను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

సైకిల్‌ను ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారులో చెన్నారావుపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రబ్బాని ద్విచక్ర వాహనంపై జల్లి గ్రామం నుండి చెన్నారావుపేటకు వస్తున్నాడు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల మల్లయ్య తన మొక్కజొన్నలను ఆరబోసుకొని సైకిల్‌పై చెన్నారావుపేట వైపు వెళ్తున్నాడు. చెన్నారావుపేట గ్రామ శివారులోకి రాగానే మహమ్మద్ రబ్బాని తన ద్విచక్ర వాహనంతో వెనకాల నుండి సైకిల్ ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సైకిల్ నుజ్జునుజ్జు అయింది. మండల మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించగా అక్కడి నుండి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మల్లయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

తహసీల్దార్ విధులను అడ్డుకున్న వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాశిబుగ్గ

14వ డివిజన్ ఎస్ఆర్ నగర్‌లో మంగళవారం వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ విధులను అడ్డుకున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపారు. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ నగర్‌లో బతుకమ్మ ఉత్సవాల స్థలాన్ని ఎస్సార్ నగర్‌కు చెందిన కొందరు ఆక్రమించారని స్థానికులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మంగళవారం వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తన సిబ్బందితో కలిసి పరిశీలనకు వెళ్లారు. ఈక్రమంలో ఎస్ఆర్ నగర్‌కు చెందిన కేతిరి రాజశేఖర్, కేతిరి లావణ్యలు అక్కడి ప్రజలను, మహిళలను రెచ్చగొట్టి అధికారులు ఇండ్లు కూల్చి వేస్తున్నారని తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వ అధికారుల విధులను అడ్డుకొని వారిపై దాడికి ప్రయత్నించారు. తహసిల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ రాఘవేందర్ హెచ్చరించారు.

తహసీల్దార్‌పై దాడి చేయలేదు : బీఆర్ఎస్ నాయకులు కేతిరి రాజశేఖర్

వరంగల్ తహసీల్దార్‌పై ఎలాంటి దాడికి పాల్పడలేదని బీఆర్ఎస్ నాయకులు కేతిరి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మండల తాసిల్దార్ మంగళవారం ఎస్సార్ నగర్‌కు వస్తున్నారని తెలుసుకొని తమ బాధను చెప్పుకుంటామని వెళ్లామని తెలిపారు. ఎస్సార్ నగర్‌లోని కొంతమంది నాపై కుట్రతో తను నివాసం ఉంటున్న ఇల్లు బతుకమ్మ స్థలంలో ఉందని ఫిర్యాదు చేయడం వల్ల తహసీల్దార్ వచ్చారని తెలిపారు. విషయం తెలుసుకున్న కొంతమంది మహిళలు వచ్చి తాసిల్దార్ కు మొరపెట్టు కున్నారని తెలిపారు. కొంతమంది కక్షపూరిత రాజకీయాలు చేస్తూ తనపై ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు వచ్చారని, హైడ్రాపై కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయడం వల్ల చాలామంది ప్రజలు వచ్చి తహసీల్దార్‌తో తన బాధను చెప్పుకున్నారని తెలిపారు. తనకు గొడవతో ఎలాంటి సంబంధం లేదని రాజశేఖర్ తెలిపారు.

ధాన్యం ఆరబోసుకునేందుకు స్థలం కేటాయించాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్

నవతెలంగాణ-మంగపేట

రైతులు ధాన్యం ఆరబోసుకునేందుకు స్థలాలు లేని గ్రామాలకు ప్రభుత్వమే స్థలాలు కొని ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పడించిన ధాన్యాన్ని అరబోసుకునేందుకు స్థలాలు లేక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం ఆరబోతకు స్థలం లేకపోవడం చేత కోసిన చెనులోనే ధాన్యం అరబోసుకుంటున్నారని, అకాల వర్షాలు కురవడం వల్ల ధాన్యం చెనులోనే తడిసి మొలకలు వచ్చి నష్టాల పాలవుతున్నారని అన్నాడు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ధాన్యం అరబోసుకునేందుకు స్థలాలు లేని గ్రామాల్లో స్థలాలు కొని అప్పగించేలా చూడాలన్నారు.

పారా ఒలింపిక్ విజేత దీప్తి జీవన్‌జికి అభినందనలు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



ఇటీవల ప్యారిస్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో అథ్లెట్ దీప్తి జీవన్ జి కాంస్య పతకం సాధించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్యను దీప్తి జీవన్ జి, ఆమె తల్లి ధనలక్ష్మి, కోచ్ నాగపురి రమేష్, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జీవన్‌జిని జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం దీప్తి జీవన్ జి, నాగపురి రమేష్‌ను సత్కరించారు. ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటా రని ప్రశంసించారు. మరిన్ని అంతర్జాతీయ పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. కలెక్టర్‌వెంట జిల్లా యువ జన, క్రీడల అధికారి అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.







హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అత్యంత ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన మహిళా ఉద్యోగినులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల వేడుకల్లో పాల్గొని అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగినులు వారి పిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పండుగ వేడుకలు మహిళల ఆటపాటల మధ్య అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. మహిళలు బతుకమ్మ పాటలకు చేసిన నృత్యాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధ్యక్షత వహించారు. సంబరాలకు విచ్చేసిన ఎంపీ కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని అన్నారు. పువ్వులను పూజించే గొప్ప పండుగ ప్రపంచంలో ఒక్క బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ ఉద్యోగస్తులందరికీ వారి కుటుంబ సభ్యులకు సద్దుల బతుకమ్మ , దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపాశారు. జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.



టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్రావు మాట్లాడుతూ తెలంగాణలోని హనుమకొండ జిల్లా లోని కలెక్టరేట్‌లో ప్రతి సంవత్సరం బతు కమ్మ వేడుకలను ఘనంగా జరుపుతామని మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తు న్నారని అని అన్నారు.

ఈ సందర్భంగా ఉత్తమంగా పేర్చిన బతుకమ్మలకు అతి థులు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలిమ రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ గణేష్, కలెక్టరేట్ ఎఓ సత్యనారాయణ, ట్రేసా అధ్యక్షులు అధ్యక్షులు భాస్కర్, జిల్లా అధికారులు డీఎంహెచ్ లలితా దేవి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, ఉద్యోగ సంఘాల నేతలు బైరి సోమయ్య, డాక్టర్ ప్రవీణ్, పుల్లూరు వేణు గోపాల్, పనికెల రాజేష్, శ్యాంసుందర్, సరస్వతి, యమునా, రాజమణి, రజిత,శ్రీవాణి,కల్యాణి,గ్రేస్, శిరీష, కల్పన, మంజుల, స్వాతి, మాధవి, పద్మజ, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

గొడవలు సృష్టించే వారిపై నిఘా పెట్టాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్







సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో గొడవలు సృష్టించే వారిపై పోలీస్ నిఘాతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అసాంఘిక చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అన్ని మండలాల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాబోయే సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఆడపడుచులు నిర్వహించుకునేలా అధికారులే ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజాప్రతినిధుల పాలన లేనందున అధికారులే పూర్తి బాధ్యతలను తీసుకొని ప్రశాంత వాతావరణంలో పండుగ ఉత్సవాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఆడపడుచులు ఆడుకునే ఆట స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్తు లైట్ల ఏర్పాటు చేసి మంచి పండుగ వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలను జరుపుతుందని అందుకు అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అన్నారు.

కులవృత్తుల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల బలోపేతానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీతా కార్మికుల రక్షణ కవచాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులు 87మందికి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కాటమయ్య రక్షణ కవచాలను అందించడం అవసరం అని అన్నారు. గీత కార్మికుల వృత్తి ద్వారా జీవనోపాధి పొందే కార్మికులకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం గీత కార్మికులకు రక్షణ కవచాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

సద్దుల బతుకమ్మ స్థల పరిశీలన

మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆడపడుచులు ఎంతో వైభవంగా ఆడుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు, నిమజ్జన దామెర చెరువు స్థలాలను మంగళవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ ప్రాంగణ స్థలాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పారిశుధ్య పనులు , విద్యుత్, నీటి వసతి, వైద్య సిబ్బంది, సాంస్కృతిక కళాబృందం పటిష్టంగా ఉండేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవాంఛిత సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దొంగల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బతుకమ్మ నిమజ్జన ప్రదేశంలో ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సోదాఅనితరామకృష్ణ, ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్ , జిల్లా బీసీ సంక్షేమ డీడీ రామ్‌రెడ్డి, ఎక్సైజ్ తాతాజీ, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సుమన్, చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.



ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ - శాయంపేట

నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట గ్రామంలో ఎస్‌పిటి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొనగా అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, మార్కండేయ, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి పాల్గొన్నారు.



కేయూలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక 'బతుకమ్మ' అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆచార్య పి మల్లారెడ్డి అన్నారు. కేయూ బోధనా, బోధనేతర మహిళా ఉద్యోగుల సారథ్యంలో మంగళవారం ఉదయం కేయూ పరిపాలన భవన ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని పూజలు చేసి మాట్లాడారు. తెలంగాణా మహిళలు అత్యంత శ్రద్ధగా నిర్వహించే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ బి రమ, డాక్టర్ బి. సుకుమారి కే. అనితా రెడ్డి, డాక్టర్ ఎస్ సుజాతతోపాటు ఆర్ శ్రీలతదేవి, బి సృజన, బి కృష్ణవేణి, పి నర్మద, కే శ్రీలత, రమ, పద్మ బతుకమ్మ ఆడారు. దూర విద్య సంచాలకులు ఆచార్య వి రామచంద్రం, మహిళా ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షాలు, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రాలు లింగంపల్లి రాము, ప్రణయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మంగళవారం 80 వేల చేప పిల్లలకు గాను తొలివిడతగా 40వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు. ముదిరాజ్‌లను అన్ని రంగా ల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం కృషి చే స్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నట్టు చెప్పారు. చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తు న్నదని అన్నారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో, కుంటలలో చేపల పెంపకం చేపట్టాలని అన్నారు. పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకా రులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యానికి గురైన 34మంది బాధితులకు మంజూరైన సుమారు రూ.10లక్షల84 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆ రోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్యశ్రీ పథకం వర్తిం చని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం లక్షల రూపా యలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా సీఎం రేవంతర్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే వెంట డీఎఫ్ఓ,వ్యవసాయ అధికారి అనురాధ, కార్పొరేటర్ శివకుమార్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తం గేళ్లపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మ హేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్‌రెడ్డి, మత్స్య శాఖ అధ్యక్షులు పృథ్వి రాజ్, మాజీ జెడ్పీటీసీ వెంకన్న, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, నేదునూరి సుని ల్, పోలెపాక ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయ్ వెల్ఫేర్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా సోదా రామకృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పరకాల ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయ్ వెల్ఫేర్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పట్టణ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు, కార్మిక నేత సోదా రామకృష్ణను గౌరవ అధ్యక్షులుగా నియమించినట్లు కమిటీ వరంగల్ జిల్లా రీజియన్ సెక్రెటరీ నాగయ్య మంగళవారం ప్రకటించారు. కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణను వారి నివాస గృహంలో కలిసి అభినందనలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పక్షా న కార్మిక హక్కులకు భంగం కలగకుండా, వారి అభివృద్ధి కోసం పా టుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ పరకాల ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయ్ వెల్ఫేర్ కమిటీ నాయకులు లాడ్య గోవర్ధన్, ఈఆర్ ప్రసాద్, రవీందర్, మాణిక్యం, ఏసుదాసు, మోహన్, సూరయ్య, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ

నవతెలంగాణ- కమలాపూర్

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ నేడు జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీ సభలో చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కలెక్టరేట్ ను మేధావులు ప్రజాస్వామ్యవాదులు, ప్రతి ఒక్కరు పాల్గొని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగల వర్గీకరణ తర్వాతనే నియామకాలు చేపట్టాలని కోరుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు అన్యాయం చేయడం కోసమే ఫలితాలు విడుదల చేసి నియామకాలు చేపడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు అంబటి కార్యదర్శి రాజమల్లు, పుల్ల శ్రీనివాస్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ డీఎంఈకి సన్మానం

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

47వ డివిజన్ డీజిల్ కాలనీ రైల్వే ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం సీనియర్ డీఎంఈ వెంకటకృష్ణను రైల్వే ఎంప్లాయీస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయ్‌కుమార్ వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొని ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సీనియర్ డీఎంఈ పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టి మన్ననలు పొందాడని కొనియాడారు. భవానినగర్, శాంతినగర్ కాలనీలో పోల్స్ తీయాలని విజ్ఞప్తి చేయగా సీనియర్ డీఎంఈ స్పందించి త్వరలో తీపిస్తానని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కృష్ణ, సత్యవరం మధుకర్, మాచర్ల శేఖర్, మేక రాజు, సదానందం, వక్కల కుమార్, జార్జి సతీష్, వెంకటస్వామి, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్, రైల్వే కోటర్స్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...



ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ- హనుమకొండ చౌరస్తా

హనంకొండబస్టాండ్‌లో మంగళవారం వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపోల మహిళా సిబ్బంది అందరూ బతుకమ్మ ఆడారు. రీజినల్ మేనేజర్ డి విజయ భాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె భాను కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మహాలక్ష్మి అయిన ఆర్టీసీ మహిళా సిబ్బందిని అభినందించారు. బతుకమ్మ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టు డిపో మేనేజర్ శ్రీమతి జోష్న, అన్ని డిపోలో సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్ర ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకల నేపథ్యంలో మంగళవారం వరంగల్ కాజీపేటలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్సీఐ) ఆఫీస్ ఆవరణలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ ప్రఖార్ వర్మ పాల్గొని మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలు, ఒత్తిడిని మరిచి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని ఎఫ్సిఐకి కొత్త శోభను తీసుకువచ్చారన్నారు. అనంతరం ఎఫ్‌సీఐ మహిళా మేనేజర్లు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల వారు వృత్తి రీత్యా ఉద్యోగులు వస్తుంటారని, వారికి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసిన్నట్టు అవుతుందని అన్నారు. ఎఫ్‌సీఐ మహిళా మేనేజర్లలు దివ్య మాధవిలత, జ్యోష్న స్టాఫ్ సరిత, మనిషా, తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలులో మెరిసిన ఆణిముత్యం

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రానికి చెందిన బోల్లెపల్లి శ్రీజ పోటీ పరీక్షలు రాసి మల్టీ జోనల్ 22వ ర్యాంకు సాధించింది. ప్రభుత్వ ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఈవోగా నియామకపత్రం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా అందుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మెరిసిన మరో ఆణిముత్యం అని పలువురు ప్రశంసించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీజ చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయిందని, అయినా నిరుత్సాహపడలేదని, పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని కొనియాడారు. ఇందుకు సహకరించిన బాలవికాస సంస్థ, మా ఇల్లు ఆశ్రమం గాదె ఇన్నయ్య పుష్పరాణి, తన పెదనాన్న, చిన్ననాన్న బొల్లెపల్లి రమేష్, పరమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్ క్రాస్ ఉచిత వైద్య సేవలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో మంగళవారం హనుమకొండ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందజేశారు. గ్రామస్తులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జె కిషన్ రావు డాక్టర్ ఎండీ తాహీర్ మసూద్, ఫార్మసిస్ట్ క్రాంతి, సిబ్బంది సతీష్ శివకుమార్, నర్సింహాచారి, పోశాలు, మాజీ సర్పంచులు గోనెల సంపత్ పొన్నం వనజ రాజు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మి రైతు సేవా సంఘం కమలాపూర్ అధ్యక్షుడిగా సాంబయ్య

నవతెలంగాణ- కమలాపూర్

మండల కేంద్రంలో గుడిబండ వద్ద ప్రతిరోజు జరిగే కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు విక్రయించే అమ్మకం దారులంతా కలిసి 'కమ లాపూర్ వరలక్ష్మి రైతు సేవక్ కూరగాయల అమ్మకందారుల సంక్షేమ సంఘం' ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా వడ్డె రమేష్, ప్రధాన కార్యదర్శిగా బుర్రి సాంబమూర్తి, సంయుక్త కార్యదర్శిగా పెరుమాండ్ల గౌరమ్మ, కోశాధికారిగా వడ్డె సాంబయ్య ఎన్నికయ్యారు.

మార్కెట్ డైరెక్టర్‌గా దామెర శంకర్

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామెర శంకర్ ను ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా నియమించారు. కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన శంకర్ గతంలో గ్రామానికి ఉప సర్పంచ్‌గా పని చేశారు. ప్రస్తుతం అతని సేవలను పార్టీ గుర్తించి డైరెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్‌రామ్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ బీరం సునందా సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మన్యం ప్రకాష్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి శ్రీధర్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, రైతులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.


చెట్లు నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : పర్యావరణ పరిరక్షకుడు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట పట్టణం లోని శ్వేతార్కమూల గణపతి ఆలయం వెనుక ఓ ఇంటి యజమాని హరితహారంలో నాటిన కానుగ చెట్టును ఇంటికి అడ్డుగా ఉందని నిర్దాక్షిణ్యంగా ఆదివారం నరికి వేశాడు. విషయం తెలుసుకున్న పర్యావరణ పరిరక్షకుడు ప్రకాష్ ఫారెస్ట్ అధికారులకు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం చెట్టు నరికేసిన ప్రాంతం వద్ద నిరసన తెలిపారు. రోజురోజుకు నగరంలో చెట్ల నరికివేతకు అడ్డు అదుపు లేకుండా పోతుందని వాపోయారు. షాపులకు, ఇంటికి అడ్డంగా ఉన్నాయని చెట్లు నరికి వేయడం బాధాకరం అని అన్నారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు.

సీఎస్ఐలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - శాయంపేట



మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సియస్ ఐ బిజెయం ఉన్నత పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2013-14లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ముందుగా పరిచయ కార్యక్రమం చేసుకొని, చిన్ననాటి మధుర స్మృతు లను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి గురువులను మెమొం టోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రెవరెండ్ సామ్ జార్జ్, జోయి, అనిల్ కుమార్, ప్రవళిక, రాజయ్య, రాజు నాయక్, సతీష్ కుమార్, సాయిరెడ్డి, శైలజ, బీజాయి మాథ్యూ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటర్ నమోదు చేసుకోవాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

పట్టభద్రుల, ఉపాధ్యాయులు శాసన మండలి ఎన్నిక సందర్భంగా ఓటర్ నమోదుకు ఎన్నికల సంఘం నోటి ఫికేషన్ జారీ చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ సూచించారు. మంగళ వారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌కు స్థానిక ఐడీఓసీ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1 11-2021 కంటేముందు డిగ్రీ, ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్ట భద్రులు, 2018 ఇప్పటి వరకు మూడు సంవత్సరాలు సేవా కా లం కలిగిన ఉపాధ్యాయులు అర్హులని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచి తంగా అందచేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తులను తహసీల్దార్ కా ర్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మానవత్వం చాటుకున్న పోలీసులు

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద మహిళ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసి పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రంలోని కొలెపాక సరోజినమ్మ ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎస్సై సందీప్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు పరామర్శించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో మర్యాదపూర్వకంగా ఉంటూ ఇండ్లలో పని చేసే దని పోలీసులు తెలిపారు. కాగా ఆమె కుటుంబానికి అండగా ఉంటా మని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తాళ్లపెల్లి లింగమూర్తి, కానిస్టేబుళ్ల ప్రవీణ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి మొబైల్‌ఫోన్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం రాంనగర్‌కు చెందిన శనిగరపు మొగిలి పని నిమిత్తం ఆయన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే మార్గంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అదే రోజు చిట్యాల పీఎస్‌లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ను ట్రేస్ చేసి హైదరాబాద్‌లో ఉందని గుర్తించి అక్కడి నుంచి తీసుకువచ్చి బాధితు నికి అప్పగించారు. మొబైల్‌ను గుర్తించడంలో భాగస్వాములైన కానిస్టేబుల్ లాలసింగ్, ఉమెన్ కానిస్టేబుల్ కోమల మమతలను ఎస్సై ల్ శ్రవణ్‌కుమార్, ఎండీ శాఖన్, ట్రైనీ ఎస్సైలు అభినందించారు.



సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి స్థానిక ఎర్రచెరువు ప్రాంతంను మంగళవారం మం డల అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. శానిటేషన్ కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఎం వీరబద్రయ్య, డీఎల్పీఓ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్ఐ కే పవన్‌కుమార్, గ్రామ కార్యదర్శి కల్పన, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జీపీ సిబ్బందికి దసరా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా చీరలు, డ్రెస్సులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి వీరబద్రయ్య, పంచాయతీ కార్యదర్శి కల్పన, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీ పాదరావు స్మారక కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక ఐదు మండలాల కబడ్డీ పోటీలు ఈనెల 10, 11, తేదీలలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ.300 అని, గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.10016, రెండవ బహుమతి రూ.5016, మూడో బహుమతి రూ.3016, నాలుగవ బహుమతి రూ.2016 నగదు అందించనున్నట్లు తెలిపారు. బొమ్మపూర్ గ్రామపంచాయతీ వెనకాల పాఠశాలల్లో నిర్వహించే పోటీలలో పాల్గొనాలనుకునే వారు 702334 6605, 8499913147, 970413 2827లో సంప్రదించాలని సూచించారు.

పెద్దంపల్లి గ్రామ ప్రధాన రహదారికి మరమ్మతులు

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్య పై 'నవతెలంగాణ'లో మంగళవారం ప్రచురిత మైన వార్తకు అదే రోజు అధికారులు స్పందిం చారు. వెంటనే గ్రామ ప్రధాన రహదారి మర మ్మతులు చేపట్టారు. అలాగే ప్రతి సమస్యకు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడా లని, గ్రామ సమస్యల పరిష్కారమార్గాలను చూపుతున్న నవతెలంగాణ దినపత్రికకు స్థానికులు అభినందనలు తెలిపారు.



సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని పలు శాఖల మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆ డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ పండుగల్లో బతుక మ్మకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. మన పండుగ, మన సంస్కృతి ఆడ పడుచుల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ అన్నారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణకు గర్వకా రణంగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగ ను ఆనం



దంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ... బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని చెప్పారు. బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధశాఖల అధికారులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

గణపురం : దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. మంగళవారం బుద్ధారం గ్రా మ రామాలయంలో నెలకొల్పిన



దుర్గామాతకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొ న్నారు. బతుకమ్మ, దసరా పండుగలను ప్రజ లంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. మండల నాయకులు పాల్గొన్నారు.

'మహిళా ఆర్థిక అభివృద్ధికి క్యాంటీన్లు ఉపయోగపడతాయి'

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళల ఆర్థికాభివృద్ధికి మహిళాశక్తి క్యాంటీ న్లు ఉపయోగపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కార్యా లయంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించి వారు మాట్లాడారు. అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతోపాటు వారి ఆదాయా భివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేండ్లలో చిరు వ్యాపారాలను ప్రోత్స హిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం శిక్షణ ప్యాకింగ్ బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడంతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పనున్నట్లు తెలిపారు. గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరో పది మందికి ఉ పాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. క్యాంటీన్లలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు రుచి చూసి అభినందించారు. ఈ కార్య



క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీఆర్డీఓ అవినాష్, జిల్లా అధికారులు తది తరులు పాల్గొన్నారు.

పాండవులగుట్ట అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

పాండవులగుట్ట పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళ వారం మండలంలోని జగ్గయ్యపేట నుండి బుగు లోని జాతర వరకు రూ.కోటి15 లక్షలు, తిరుమ లగిరి నుండి బుగులోని గుట్ట వరకు రూ.కోటి 30 లక్షలు, నారాయణ పురం స్టేజి నుండి పాండవుల గుట్ట వరకు రూ.85 లక్షలు, కొత్త పల్లి నుండి పాం డవుల గుట్ట వరకు రూ.2కోట్ల5లక్షలతో బీటీ రోడ్డు నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మా



ట్లాడారు. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టపైకి ప్రజల సౌకర్యార్థం రూ.2కోట్లతో మెట్లు నిర్మించేం దుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. బుద్ధారం నుండి కొడవటంచ వరకు రూ.60 కోట్ల తో డబుల్ రోడ్డు నిర్మించేందుకు నిధులు మం జూరు చేసేందుకు ప్రతిపాదన పంపినట్లు తెలి పారు. అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్ని కల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ సం స్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు కట్ల చంద్రారెడ్డి, మమత, పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు దుగ్యాల రాజే శ్వరరావు, పున్నం రవి, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత మంచినీటిని అందించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

- **గాంధీనగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ**

నవతెలంగాణ-గణపురం

ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందిం చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మం గళవారం గణపురం మండలం గాంధీనగర్ లోని నీటి శుద్ధి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ, నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలిం చారు. స్థానిక నీటిశుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 30ఎంఎల్‌డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్త పల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు మంచినీటిని సర ఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం మంచి నీటి శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9ఎంఎల్‌డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు,



నీటి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలి పారు. ఎక్కడైనా మంచినీటి సరఫరా వస్తే ట్యాం కర్లు ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నా రు. సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధి అన్ని నీటిశుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెం ట్రల్ ల్యాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచే యా లని ఆదేశించారు. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని అన్నా రు. ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మా ణం చేపట్టే సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజి నీరింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహ దారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కోసం ప్రతిపాదనలు అందచేయాలని సూచిం చారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించారు. సమర్థవంత మైన నిర్వహణ, నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. కార్యక్రమం లో మిషన్ భగీరథ ఈఈ మాణిక్యాలరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈ సంధ్యారాణి, ఏఈ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళ పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొ న్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా పోలీసు ఉద్యో గులు, వారి పిల్లలు, చిన్నారులతో ఎస్పీ కిరణ్ ఖరే, ఎస్పీ సతీమణి దిశా ఆటపాటలతో బతుకమ్మ ఆడి సంబరాలు చేశారు. ఈ ఉత్సవాలలో మహిళ పోలీస్ అధికారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు జరపడం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బోనాల కిషన్ దంపతులు, భూపాలపల్లి, కాటారం, డిఎస్పీలు ఏ సంపత్‌రావు, జి రామ్మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు మంజూరు చేయాలి

- **సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్**

నవతెలంగాణ-భూపాలపల్లి

రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని సీపీఐ పట్టణ కార్యద ర్శి పోతుకు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ పట్టణ కమిటీ స మావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రవీణ్‌కుమార్ హాజరై మాట్లా డుతూ.... రాష్ట్రంలో గత ఐదేండ్లుగా రేషన్ కార్డులు మంజూరు చేయక పోవడం వల్ల లబ్ధిదారులు నష్టపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పలుసార్లు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడమే తప్ప మాట నిలబెట్టు కోవడంలో విఫలమైందని విమర్శించారు. భూపాలపల్లి పట్టణ అబివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకొని మహిళలకు రూ.500 ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. భూపాలపల్లి పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో పేదల ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్‌లు పంపిణీ చేయాలని కోరారు. పట్టణ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, అస్లాం, లోకిని రమేష్, ఎండి షాబీర్, గడ్డం సింహాద్రి, చారి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు యత్నించడం సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వలస కూలీలని నిలువ నిదనిస్తే ఇంటి స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేయడం దారుణమని మండలంలోని రుద్రారం గ్రామానికి ఇంటి స్థలం యజమాని ఫణి రాజారావు ఆరోపించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం చిన్నపెల్లి రాజేశ్వరి, రమాదేవి కుటుంబం వచ్చిన క్రమంలో ఉండడానికి ఇల్లు లేదన్నారు. రోడ్డు పక్కనే ఖాళీగా ఉన్న రామినేని నారాయణరావు స్థలంలో చిన్న కూరగాయలు, గాజుల కొట్టు పెట్టుకుంటామని ప్రాధేయపడగా మానవత్వంతో అవకాశమిచ్చామని గుర్తు చేశారు. నేడు ఆ స్థలం వారిదేనని దౌర్జన్యం చేయడం దుర్మార్గపు చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని కొంతమంది పేదలు కూడా అదే స్థలంలో జీవనోపాధి కోసం చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని బతుకుతున్నారని అన్నారు. నేడు ఆ భూమి యజ మానులు కాళీ చేయమనగానే మిగతా వారంతా ఖాళీ చేశారని, కానీ పూసబెర్ల సాంబయ్య కుటుంబం ఖాళీ చేయడం లేదన్నారు. భూమి యజమానికి గిట్టని వారు కొంతమంది సాంబయ్య కుటుంబానికి అండగా ఉండి సమస్యను సృష్టించాలని తప్పుదోవపట్టిస్తున్నట్టు ఆరోపించారు. మానవత్వంతో పనిచేస్తున్న సామాజిక సంస్థలు సంఘాలు ఈ విషయాన్ని పునర్ పరిశీలన చేసుకొని ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కా ర్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల కొమురయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు, అంబాల రాజు మాదిగా, జిల్లా ఇన్చార్జి ఇం జపెల్లి ప్రవీణ్ మాదిగ, బీసీ నాయకులు వంగపల్లి రాజయ్య,మహిళా సంఘం నాయకులు రాదండి ఉమా, లత, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో విశేష పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం అర్చకులు విశేష పూజలు చేశారు. దేవస్థానం పర్యవేక్షకులు డి శ్రీనివాస్‌గౌడ్, దేవస్థా నం మాజీ డైరెక్టర్లు, పుర ప్రముఖులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ భవాని కమిటీ అన్నదానం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం లో అమ్మ భవాని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గ భవాని వద్ద 6వ రోజు మంగళవారం మాడుగుల భాపు శర్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భవాని కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.





డీఎస్సీలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికీ ఉద్యోగం

నవతెలంగాణ-మహదేవపూర్

ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన తలుగు ప్రవీణ్ కుమార్, తలుగు సుధాకర్ ఉద్యోగం సాధించారు. పట్టుదలతో చదివి ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు బంధువులు చుట్టాలు మిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

నేడు చలో కలెక్టరేట్ ర్యాలీ : ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ

నవతెలంగాణ-టేకుమట్ల

ఈనెల 9వ తేదీన భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీ ఎస్, ఎమ్మెస్పీ టేకుమట్ల మండల ఇన్‌చార్జిలు రేణుకుంట్ల శంకర్ మాదిగ, రాంచందర్ మాదిగ కోరారు. మంగళవారం వారు మండల కేంద్రంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను ముందుగా తెలంగాణలోనే అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీనిచ్చినట్టు గుర్తు చేశారు. నేడు అందుకు విరుద్ధంగా తన పరిధిలో ఉన్న విద్యాశాఖలోనే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11062 ఉద్యోగాల భర్తీకి సిద్ధపడడం అ త్యంత దారుణం అన్నారు. జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన ప్రద ర్శనలను విజయవంతం చేయాలని కోరారు.



పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.కనకారెడ్డి డిమాండ్.

నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ జిల్లా వ్యాప్తంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పత్తిని కొనుగోలు చేయాలని అదే విధంగా ఐకెపి మార్క్‌ఫెడ్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం, మక్కలు కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.కనకా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) నర్మెట గ్రామ శాఖ మహాసభ సీనియర్ నాయకులు రాజారాం అధ్యక్షతన జరుగగా కనక రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లాలో రైతులు వానకాలం సీజన్‌లో పత్తి, వరి మొక్కజొన్న ఇతర పంటలు అనేక కష్టనష్టాలకోర్చి ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు వేయగా రైతులు ఆశించిన స్థాయిలో పంటలు పండడం లేదు. పండిన కొద్దిపాటి పత్తి రైతులు అమ్ముతుంటే మిల్లు వ్యాపారస్తులు జిల్లా వ్యాప్తంగా చిల్లరకంట వ్యాపారస్తులు రైతుల దగ్గర నుండి తేమ పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారన్నారు. పత్తికి మద్దతు ధర రూ.7525 ఉండగా వ్యాపారస్తులు క్వింటాల్‌కు రూ.6000 నుండి రూ.6200 వరకు మాత్రమే కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారన్నారు. రైతులు నష్టపోతుంటే రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీసీఐ కొనుగోలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జనగామ జిల్లాలోని అన్ని మార్కెట్లలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి రైతుల ఉత్పత్తులన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.కనుక రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ప్రజ్ఞాపూర్ నర్సింహులు, నాయకులు కొన్నె రవీందర్. బండి కర్ణాకర్ సంగీ గట్టయ్య, ప్రజ్ఞాపురం సిద్దులు ప్రజ్ఞాపురం మల్లేష్ మేకల సిద్దులు, పులి శ్రీను, లింగం మురళి. బి.నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శి బండి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



సీపీఐ(ఎం) బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాపురం మహేందర్

నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మంగళవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభ సీనియర్ నాయకులు గొడుగు గోనయ్య అధ్యక్షతన గ్రామ మహాసభ జరిగింది. ఈ మహాసభలో మహేందర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు బలోపేతం జరగాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు..కార్మికులు వారు పని చేస్తున్న కంపెనీలలో ఉద్యోగ భద్రత లేక కనీస వేతనం అమలు గాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈదేశంలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలంటే కమ్యూనిస్టులు బలపడాలన్నారు. నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు . రానున్న కాలంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారుమహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా కంఢ్ల కోల శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బడికే అశోక్, కుమ్మెర సుధా, ఆమనగంటి రేణుక, ఇల్లందుల స్వప్న, మునగాల నరసమ్మ మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక బతుకమ్మ కుంటలో మహిళలు బతుకమ్మ సంబరాలు జరిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మహిళా విభాగం అధ్యక్షురాలు బడికే ఇందిరా నాయకత్వంలో జరిగిన ఈ సంబరాల్లో మహిళలు ఆడి పాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, జనగామ మండల అధ్యక్షురాలు కాముని జయ, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, సుమలత, లక్ష్మి, జక్కుల రేణుక, శ్రీలత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఇర్రి అహల్య, ఎండి షబానాలు ఎన్నిక

నవతెలంగాణ-జనగామ



అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఇర్రి అహల్య ఎండి షబానాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐద్వా మూడవ మహాసభలు జనగామ పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు. ఈమహాసభలో ఐద్వా జిల్లా నూతన కమిటీ 17 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండీ.షబానాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా పందిళ్ళ కళ్యాణి, మోకు భవాని, సౌందర్య, ఉపాధ్యక్షులుగా పి.నిర్మల, సిహెచ్. శ్రీలత, కమిటీ సభ్యులు బి.అంజమ్మ, ఎర్ర అనిత, రాములమ్మ, రాపర్తి రజిత, జంధ్యాల కావ్య, కర్రె మమత, బండ రమాదేవి, నాగిళ్ల రమ, నక్క పూలమ్మ గుర్రాల మంగమ్మ లు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. జనగామ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, డ్వాక్రా మహిళలు అభయ హస్తంకు కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలి, చిట్యాల ఐలమ్మ నగర్ లో మూడవ విడత ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇచ్చి కరెంటు, వాటర్ సౌకర్యం కల్పించాలి, అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం రూ.10 లక్షల లోన్ ఇచ్చి ఇల్లు కట్టివ్వాలి, ప్రతి కుటుంబంలోని మహిళకి రూ.2500 పెన్షన్ ఇవ్వాలని, ఈ తీర్మానాల అమలు కోసం భవిష్యత్తులో సమరశీలమహిళా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలి, మహిళలు ఐక్యమై పోరాడాలని మహాసభలో తీర్మానాలు చేశారు.

చేనేత శిక్షణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



స్థానిక వీవర్స్ కాలనీలో భారత ప్రభుత్వం జౌళి మంత్రిత్వ శాఖ చేనేత అభివృద్ధి కమిషనర్ చేనేత సేవ కేంద్రం హైదరాబాద్ శిక్షణ కేంద్రం సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పీవై శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లో 17 మంది మహిళలకు, యువకులకు చేనేత వృత్తి లో మెళకువలు 45 రోజుల పాటు నేర్పించి రోజుకు రూ.300 భతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి శ్రీరామ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న మహిళలు, యువకులకు చేనేత కిట్లు అందచేశారు. ఈకార్యక్రమంలో బొంతపల్లి నాగరాజు మాట్లాడుచూ చేనేత కేవలం భౌతిక వత్తే కాకుండా, కళాత్మకంగా, నైపుణ్యంతో కూడిన పని కావడంతో దీనిని నేర్చుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుంన్నారు. ఈకార్యక్రమంలో శిబిరం శిక్షకులు కండిగట్ల , సహాయ శిక్షకులు కూరపాటి శ్రీనివాస్, కూరపాటి సుభాష్, మేఘరాణి, బొల్లం ఉదయ్, బీమానాథ హరీష్, గుమ్మడవెల్లి చైతన్య, ఘనపురం ఉమా స్థానికులు పాల్గొన్నారు.

ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

వానాకాలం (ఖరీఫ్) 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోనిసమాచారం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రైజ్వాన్ బాషా వానాకాలం (ఖరీఫ్) 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, ఇందులో దాదాపుగా 55 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు. అలాగే జిల్లాలో 180 దొడ్డు రకం, 116 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిష్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఈరిజిష్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి జేఎస్(సీ- కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికి జేఎస్(ఎస్- సన్నాలు) 1, 2, 3, 4.... అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు. ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఖచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు. ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేర్వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమ శాతం 17గా ఉండాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు



రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్‌లు, చెక్ పోస్టులు, టోకెన్‌ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈఅవగాహన కార్యక్రమంలో డీఆర్డీఓ వసంత, డీసీఎస్ఓ సరస్వతీ, డీఏఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరాం, ఇతర సంబంధిత అధికారులు, సీసీలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమిలోంచి యధేచ్ఛగా మట్టి తరలింపు

రెండు జేసీబీలు నాలుగు ట్రాక్టర్ సీజ్..
జరిమానా విధించిన రెవెన్యూ అధికారులు
పట్టా పేరుతో మట్టి విక్రయం..
రూ.10 లక్షల మట్టి అమ్ముకున్నాడని ఆరోపణ
అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు
తహసిల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

అసైన్డ్ భూమిలోంచి యధేచ్ఛగా మట్టిని తరలించడంతో రెవెన్యూ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. తహసిల్దార్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ రాకేష్ మట్టి తవ్వకాలను అడ్డుకొని రెండు జేసీబీలతో పాటు నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి శివారులో గల ఎర్రబోడు నుండి మల్లంపల్లి కమ్మాలకుంట తండా మధ్యలో నిర్మించనున్న పెట్రోల్ బంక్ కోసం అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు అక్రమంగా తవ్వుతున్న మట్టిని అడ్డుకున్నారన్నారు. మట్టి తవ్వకాల ప్రదేశంలో రెండు జేసీబీ లతో పాటు 20 ట్రాక్టర్లు ఉన్నాయని, అందులో నాలుగు ట్రాక్టర్లు మట్టితో ఉన్నాయని తెలిపారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అసైన్డ్ భూమిని పట్టా చేయించుకుని అక్రమంగా మట్టి అమ్ముకుంటున్నాడని తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదుతో మట్టిని అమ్ముకుంటున్న వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అనుమతులు తీసుకొని మట్టి తవ్వకాలు చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు ప్రారంభించాడని తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసైన్డ్ భూమిని సొంత పట్టా అని మల్లంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి సుమారు రూ.పది లక్షల మట్టిని అమ్ముకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని అసైన్డ్ భూములలో అక్రమంగా తవ్వకాలు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-పాలకుర్తి

తొర్రూరులో జరిగిన వేదిక ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది హైదరాబాద్‌లో గల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని మంగళవారం డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, డాక్టర్ భూక్య మురళీనాయక్, రాష్ట్ర మహిళా కమిషనర్ సభ్యురాలు చిట్యాల శ్వేత సంపత్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి లు పరామర్శించి ఝాన్సీ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన వారిలో కరుణాకర్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, ధరావతు రాజేష్ నాయక్, మాదాసు హరీష్ గౌడ్ తదితరులు పరామర్శించారు.

తహశీల్దార్ రవీందర్‌కు సన్మానం..

నవతెలంగాణ-లింగాల గణపురం

మండలంలో నూతన తహసీల్దార్‌గా రవీందర్ భాద్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో స్థానిక రజక సంఘం నాయకులు ఎదునూరి నాగరాజు, దేవరకొండ శంకరయ్య, ఏదునూరి సోమ నరసయ్య పాల్గొన్నారు.

ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ తొరూరు మండల కేంద్రంలో గల వేదిక కూలడంతో ఝాన్సీ రెడ్డికి కాలు విరగడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. త్వరగా కోలుకొని పాలకుర్తి నియోజకవర్గం ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, దూదిమెట్ల యాకేష్ యాదవ్, పులిగిల్ల వెంకన్న, పయ్యావుల ప్రవీణ్, బొమ్మ కళ్యాణ్, బీసు హరికష్ణ గౌడ్, బానోతు అభిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే రోడ్డులో ఉన్న సాయి వైన్స్‌ను తొలగించాలి

సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్
ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేత..



నవతెలంగాణ-జనగామ

హైదరాబాద్, వరంగల్ నేషనల్ హైవే పెంబర్తి- జనగామ రోడ్డుపై ఉన్న సాయి వైన్స్ ను వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. హైవే పైన ప్రమాదకరంగా మారిన వైన్ షాపును తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరిటెండెంట్ అనితకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ ట్లాడుతూ జనగామ పెంబర్తి ఎన్ హెచ్ హైవే163 రోడ్డుపై గల సాయి సంధ్య వైన్స్ షాపు ప్రమాదాలకు నిలయంగా మారిందని, జనగామ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కె.అనిత కు వివిధ డిమాండ్లతో కూడినటువంటి మెమోరాండాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జనగాం పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ పెంబర్తి లో గల హైవేపై సాయి సంధ్య వైన్స్ టర్నింగ్ పై ఉండడంతో ప్రమాదకరంగా మారిందని, అక్కడికి నుండి వేరే చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. వైన్ షాప్ పక్కనే ఉన్న బెల్ట్ షాప్ డబ్బాలలో రాత్రింబవళ్లు మద్యం అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో పట్టణము నుండి మద్యం ప్రియులు రాత్రుళ్లు హైవే పైన వెళ్లి మద్యం తాగి వస్తుండగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే సాయి సంధ్య వైన్ షాప్ లో ఇష్ట రాజ్యాంగా సిట్టింగ్‌లు టేబుల్స్ వేసి ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు చేపడుతూ రోడ్డుపైనే బార్లను తలపిస్తున్నాయన్నారు. సాయి సంధ్య వైన్స్ ను అక్కడికి నుండి తరలించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, భూక్య చందునాయక్, పట్టణ సభ్యులు బొట్ల శ్రావణ్, నాయకులు పాము శ్రీకాంత్, సురేష్, కనుక చారి పాల్గొన్నారు.

తెలుగు అస్తిత్వానికి ఆద్యుడు పాల్కురికి సోమనాథుడు

తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుని పేరే తగినది
ప్రముఖ కవి విశ్వనాథుల పుష్పగిరి

నవతెలంగాణ-పాలకుర్తి

సాహిత్యంలో తెలుగు భాష గురించి తొలుత ప్రస్తావించి గుర్తింపు తెచ్చినది మహాకవి పాల్కురికి సోమనాథుడేనని ప్రముఖ కవి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకుడు విశ్వనాథుల పుష్పగిరి అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తిలోని పాల్కురికి సోమనాథుని స్మతి వనాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు అస్తిత్వానికి ఆంధ్రుడు పాల్కురికి సోమనాథుడేనని తెలిపారు.సోమనకు ముందటి కవులు ఆంధ్రము అనగా, సోమన మాత్రమే తెలుగు మాటలు, జాను తెనుగు అనే పదాలను తన కావ్యాలలో రాసినాడని స్పష్టం చేశారు. భాషగా తెలుగు అస్తిత్వానికి ఆద్యుడైన పాల్కురికి సోమనాథుని పేరే తెలుగు విశ్వవిద్యాలయానికి తగినదన్నారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, లెనిన్, మేరుగు మధుసూదన్, గాంధారి శ్రీనివాస్, గొల్లపల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బీఆర్ఎస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ ఫిరోజ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణలో పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరలు ప్రతి ఇంటి ఆడబిడ్డకు పంపిణీ చేసేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటివరకు కూడా బతుకమ్మ చీరల ఊసే లేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచినా ఇంతవరకు ఆ పథకం అమలే లేదన్నారు. పెళ్లి అయిన మహిళలకు రూ.లక్ష పాటు బంగారం ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు రూ.రెండు లక్షల రుణమాఫీ కొందరికి మాత్రమే చేసి, రైతు భరోసా కాదు కదా ఇప్పటివరకు రైతు బంధు కూడా వేయలేదని దుయ్యబట్టారు, ప్రతి రైతుకూ రుణమాఫీ జరిగే వరకు ప్రతి రైతు అకౌంట్‌లో రైతు బంధు జమ అయ్యే వరకు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే, జనగామ బీఆర్ఎస్ పార్టీ తరుపున మా పోరాటాలు ఉంటాయని తెలియజేశారు.



డీజే సౌండ్‌లపై నిషేధాన్ని ఎత్తివేయాలి

పాలకుర్తిలో డీజే నిర్వాహకుల ర్యాలీ

నవతెలంగాణ-పాలకుర్తి

డీజే సౌండ్లపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని డీజే సౌండ్స్ మండల అధ్యక్షుడు సజ్జు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన డీజే నిర్వహకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జు మాట్లాడుతూ డిజె సౌండ్స్ నిషేధంతో డీజే నిర్వాహకులు జీవనోపాధిని కోల్పోయారని తెలిపారు. డిజె సౌండ్‌లపై నిషేధాన్ని విధించిన ప్రభుత్వం డీజే నిర్వాహకులకు ప్రత్యామ్నాయ ఉపాధిని చూపాలని కోరారు. సద్దుల బతుకమ్మ పండుగకు స్వచ్ఛందంగా డీజే సౌండ్స్‌ను బంద్ చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిజె సౌండ్స్ నిర్వాహకులు వెలమకంటి సతీష్, బొందుగుల విజయ్, కమ్మగాని సతీష్, దండిగా అనిల్, రాజకుమార్ పాల్గొన్నారు.

ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలు పాలకుర్తికి ప్రాధాన్యత

నవతెలంగాణ-పాలకుర్తి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌టీజీలకు ఓటు హక్కు కల్పించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు బైకాని వెంకన్న, వడ్లకొండ శ్రీనివాస్ లు తెలిపారు. మంగళవారం వెంకన్న, శ్రీనివాస్ లు మాట్లాడుతూ పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ లోకి పాలకుర్తి మండలానికి ప్రాధాన్యత దక్కిందని తెలిపారు. పీఆర్‌టీయూ రాష్ట్ర 35వ కౌన్సిల్ సమావేశాలను కీసర లో గల ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్‌లో జరిగాయని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పాలకుర్తి మండలం నుండి కూటికంటి సోమయ్య, తీగల శ్రీనివాస రావు, తిరునగరి నిర్మల, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మారేపల్లి కవిత, రోడ్ల రణధీర్ రెడ్డి, బీరం వెంకటరెడ్డి, ఆకుల సరిత, కొట్టే రామానుజన్, రాష్ట్ర కార్యదర్శిగా వడ్డీచర్ల సుధాకర్‌లు ఎన్నికయ్యారని తెలిపారు. పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలోకి పాలకుర్తి మండలానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకొని 50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు, ఎస్‌జీలకు లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వం ప్రారంభించబోయే ఇంటర్నేషనల్ స్కూల్స్ లలో ప్రమోషన్ ద్వారా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను తీసుకోవాలని వెంకన్న, శ్రీనివాస్ లు కోరారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
బుధవారం అక్టోబర్ 09, 2024
www.navatelangana.com



మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను తక్షణమే అరికట్టాలి..

ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల డిమాండ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో ఐద్వా మండల మహాసభ సంద ర్భంగా అల్లుగొండ సావిత్రి మంగ ళవారం ఐద్వా జెండాను ఆవిష్క రించారు. ఐద్వ మండల మహా సభకు పొన్నాల జ్యోతి అధ్యక్షత వహించగా ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళల పై హత్యలు, అత్యాచారాలు ,మానభంగాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి 11 సంవత్సరాలు కావస్తున్నా మోడీ మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈకార్యక్రమంలో కేసముద్రం మండల ఐద్వా అధ్యక్ష కార్యదర్శులుగా పొన్నాల జ్యోతి, అల్లుగొండ సావిత్రిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మేకల నాగమణి, మేకల లక్ష్మి, చిక్కుడు కవిత, జాన్పాటి జ్యోతి, మేకల సాలమ్మ , కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఐద్వా మహాసభలో జిల్లా అధ్యక్షురాలు కవిత



నవతెలంగాణ-బయ్యారం:

మండల అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా 4వ మండల మహాసభ మంగ ళవారం మండల కేంద్రంలో జరి గింది. ఈ సందర్భంగా ఐద్వా సీని యర్ నాయకురాలు నడికున్ని సైదమ్మ, నిడికొండ సైదమ్మలు జెండా ఆవిష్కరించారు. ఈ సభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టి గంజాయి గంగమ్మ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈమహాసభలో విజయ మండల కార్యదర్శిగా, అధ్యక్షురాలు నిడికొండ వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలలో విఫలమైందని, అదే విధంగా బతుకమ్మ చీరలకు బదులుగా రూ.500 ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మభ్య పెట్టడం, దేశంలో రాష్ట్రంలో మహిళల పై అనేక విధమైన దాడులు జరుగుతున్నాయని, డ్వాక్రా గ్రూపులలో వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, మహిళా సమస్యల పై మహిళా సంఘం బాధ్యతలు చేపట్టి ముందుకువెళ్తామన్నారు.. ఈమహాసభలో నిడికొండ సైదమ్మ సిరిగిరి సమ్మక్క, గంజాయి గంగా, నిడికొండ వెంకటరమణ, విడికొండ ఏసు మని, అపరంజి, కీర్తన అఖిల తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-గార్ల:

మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీని జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా మండలంలో ఆరోగ్య పరిస్థి తులపై సమీక్ష నిర్వహించి, రికార్డులు తనిఖీ చేశారు. వైద్య అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యల నివారణకు కృషి చేయాలన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు..

ముల్కనూరు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది అధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి లో లభించే వివిధ రకాలైన పూలను సేకరించి అందంగా ఒక చోట పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, నవీన్‌కుమార్, సిబ్బంది రవీందర్, రామకృష్ణ, సక్కుబాయి, ఇస్మాయిల్, ఎఎస్ఎంలు ఉన్నారు.

రుణమాఫీ రైతు భరోసా హామీలను అమలు చేయాలి

నల్లు సుధాకర్ రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-కురవి



ప్రతి రైతు కుటుంబానికి రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా లాంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అమలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ కురవి గ్రామ శాఖ కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో జరుగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్నా రైతుల పెట్టుబడికి కావల్సిన రైతు భరోసా ఇప్పటివరకు జమ చేయకపోవడం శోచనీయమని, రూ.రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీని బేషరతుగా అమలు చేస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ ప్రభుత్వం అనేక కుంటి సాకులతో ఇప్పటివరకు కేవలం 50 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ పై మంత్రులు రోజుకో మాట చెప్పడం కాకుండా బేషరతుగా రూ.రెండు లక్షల వరకు రుణమాఫీని బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు చేశారు. భారీ వర్షాల మూలంగా తెగిన చెరువుల, కుంటల కట్టలను వెంటనే మరమ్మత్తులు చేయించి ఎస్సారెస్పీ జలాలచే ఆచెరువులను, కుంటలను నింపి రబీ సీజన్‌లో రైతుల సాగుకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. ఈసమావేశంలో కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, గ్రామ కార్యదర్శి తురక రమేష్, బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు షాహిద్ ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండ లంలోని అర్పనపల్లి గ్రామా నికి చెందిన షేక్ జానీ (ఆటో) కుమారుడు షేక్ షా హిద్ ఇటీవల న్యూ ఢిల్లీలోని రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహి ంచిన ఓపెన్ నేషనల్ కబడ్డీ క్రీడల్లో బం గారు పతకం సాధిం చడంతోపాటు అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక అయినట్లు కోచ్ గంధసిరి యాకాంబరం తెలిపారు . వచ్చేనెలలో జరగ బోయే ఏషియన్ కబడ్డీ క్రీడల్లో భారత్ దేశపు జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా షాహిద్ మాట్లాడుతూ బంగారు పతకం సాధించడం చాలా సంతోషకరంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తనకి అర్హత గల ప్రభుత్వ ఉద్యోగం కేటాయిస్తే తనకి, తన కుటుంబానికి ఆర్థిక కష్టాలు ఉండవని, మంచి ఉద్యోగం కేటాయించినట్లయితే క్రీడల్లో మరింత పటిష్టంగా రాణిస్తూభారతదేశానికి గొప్ప పేరు తీసుకుని వస్తానని తెలిపాడు.

సీపీఐ(ఎం) హమాలీ శాఖల కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-గార్ల:



పట్టణం లోని వివిధ హమాలీ శాఖల కార్యదర్శులను ఇటీవల జరిగిన శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ సప్లై హమాలీ శాఖ కార్యదర్శి గా వంగూరి ఇస్తారి, బజార్ ముఠా హమాలీ శాఖ కార్యదర్శిగా దబ్బా ప్రవీణ్, వేణు మిల్లు హమాలీ శాఖ కార్యదర్శి గా సూర్నపాక ప్రసాద్, మహావీర్ మిల్లు హమాలీ శాఖ కార్యదర్శిగా గంట రాజు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికుల హక్కుల పరిరక్షణకు సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించే అందోళన, పోరాటాలలో భాగస్వాములవుతామని చెప్పారు. ఈఎన్నికలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి, మండల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, అంబటి వీరాస్వామి, నాయకులు అలవాల రామకృష్ణ, గుండేటి వీరభద్రం తదితరులు ఉన్నారు.

కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడీ సర్కార్



సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-కురవి

ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య విమర్శించారు. మంగళవారం కురవి మండలంలోని నేరడ గ్రామం చెల్లగొల్ల లక్ష్మి నగర్, తుడుం ప్రశాంత్, జక్కుల వీరన్న ప్రాంగణంలో సీపీఐ(ఎం) మహాసభ జక్కుల మల్లయ్య, కడియం వినోద అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభల ప్రారంభ సూచికగా సీపీఐ(ఎం) జెండాను కొండబత్తుల వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ(ఎం) నిర్వహి ంచిన ప్రారంభ సభలో జి.నాగయ్య మాట్లాడుతూ స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధ నాన్ని బయటకు తెచ్చి జన్ దన్ ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైం దని ప్రశ్నించారు.నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్నా అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించలేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర వస్తువులు, నూనెలు, పప్పులు ఇతర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారని, దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. . ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక, చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు కల్పించాలని భారత రాజ్యాంగం స్పూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం శోచనీయమన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని, నిరుద్యోగ సమస్యను పరిష్కరి ంచకుండా యువతను, గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నప్పటికీ ప్రస్తుతం తన పద్ధతి మార్చుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిందని ఆయన తెలిపారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లను మంజూరు చేసి పెంచిన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు. రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి మల్లిడి కోటయ్య, నల్లపు సుధాకర్, పోతుగంటి మల్లయ్య, తగరం తిరుపతి, రాయల మనోహర్, కట్ల కష్టయ్య జంగం ఉప్పలయ్య, దుస్స వెంకన్న, గండి వెంకన్న, మట్టె ఉపేందర్, కడియం సత్యం, చెల్లగొల్ల మల్లయ్య, నూకల గంగయ్య, ఎం.కృష్ణమూర్తి, గంధసిరి శ్రీనివాస్, ఎస్‌డీ.ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే మురళీనాయక్ 74 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-మహబూబాబాద్



అనారోగ్యంతో ఆస్పత్రులపాలై వైద్య ఖర్చులకు కోసం అప్పులు చేసిన బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు మంగళవారం మహబూ బాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెల్లికు దురు, గూడూర్, కేసముద్రం, మహబూబాబాద్ మండలాల లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు మండలలకు గాను మొత్తం 74 మంది లబ్ధి దారులకు చెక్కులను అందజేశామన్నారు. కేస ముద్రం మండలానికి 16 చెక్కులకు గాను రూ.12లక్షల 35 వేలు, గూడూరు మండలానికి 9 చెక్కులకు గాను రూ.2,లక్షల31,000 వేలు, మహ బూబాబాద్ మండలానికి గాను 26 చెక్కులకు రూ.8లక్షల 7000 వేలు, నెల్లికుదురు మండలానికి 23 చెక్కులకు గాను రూ.6 లక్షల43 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహబూబాబాద్ నియోజకవర్గ 4 మండలాల అధ్యక్షులు జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీపీలు పట్టణ కౌన్సి లర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి ఎర్ర జెండానే..

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో అణగారిన పేదల బతుకుల్లో వెలుగు నింపాలంటే దేశానికి ఎర్రజెండానే దిక్సూచి అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య అన్నారు. మంగళవారం మాన కొండలోని 30వ, వార్డులోని గుండ్లకుంట కాలనీలో సీపీఐ(ఎం) 9వ మహాసభ అమరజీవి సుర్ణపు సావిత్రి నగర్‌లో నిర్వహించారు, ఈమహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు కందుకూరి జాను, పిట్టల ఉపేందర్‌లు అధ్యక్షత వహించగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం)పార్టీ మాను కోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందన్నారు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో మత ఘర్షణలు పెంచుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు గాడి పెల్లి ప్రమీల, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు మాజీ వార్డ్ కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ, శాఖ కార్యదర్శి పూల సురేష్, గాడి పెల్లి శ్యామ్ ,మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) శాఖ నూతన కమిటీ ఎన్నిక

సీపీఐ(ఎం) పార్టీ గుండ్లకుంట కాలనీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒకటవ శాఖ కార్యదర్శిగా కందుకూరి రాంబాబు, రెండో శాఖ కార్యదర్శిగా పూల సురేష్, మహిళా సంఘం కార్య దర్శిగా మీసాల స్వరూపా రాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మహాసభ ప్రారంభానికి ముందు సీపీ ఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య జెండా ఆవిష్కరణ చేశారు.

ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) మహబూ బాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య అన్నారు. మంగళవారం మహబూబాబాద్ టౌన్ లోని ఒకటో వార్డు ఈదుల పూసపల్లి ఏడవ మహాసభలు తాళ్ళ విజయ్ అధ్యక్షతన జరిగాయి. శాఖ మహాసభల విజయ సూచికగా పతాక ఆవిష్కరణ పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు గౌని వెంకన్న ఆవిష్కరించారు. సంతాప తీర్మానాన్ని టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు దేవతూ హేమానాయక్ ప్రవేశపెట్టారు. మహాసభలకు సో మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని



చెప్పి ప్రజలకు అనేకమైన వాగ్దానాలను ఇచ్చి అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసిందని, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, మహిళలకురూ.2500, పెన్షన్ల పెంపు, రైతుల రుణమాఫీ అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఒకటి రెండు హామీలు మినహా ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శి ంచారు. ప్రజల సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని గుర్తు చేశారు. ఈమహా సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పార్టీ నిర్మాణాన్ని సభ్యుల పని విధానాన్ని చర్చించారు. టౌన్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు గౌను వెంకన్న, టౌన్ సభ్యులు హేమ నాయక్, ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి నక్క సైదులు ఈదుల పూసపల్లి గ్రామ శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ, బోయిని లక్ష్మణ్ తమ్మల్ల వీరన్న తమ్మల్ల విష్ణు, బొజ్జ రామకృష్ణ, సుదగాని వెంకటమ్మ వళ్ల ప్రభాకర్‌రెడ్డి, పోలు సురేష్, అశోక్‌లు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా సక్సెస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రెడ్జ్ ఐటీ (గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారం తో మహ బూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఏబీ ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను మహబూ బా బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. శనివారం ఉదయం పది గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈమేళాకు తరలిరాగా 45 పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్‌మేళాలో ఉద్యోగం సాధించిన యువతకు వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఈజాబ్‌మేళాలో పాల్గొన్న యువతకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. అందులో 25 మంది ఏజెన్సీ ప్రాంతం వారికి ఉద్యోగాలు దక్కడం హర్షనీయం. ఈకార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య టౌన్ డీఎస్పీ తిరుపతిరావు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాస్, వివిధ కంపెనీల సమన్వయ కర్త చందర్ కృష్ణతో పాటు కంపెనీల హెచ్ఆర్‌లు, యువత పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షించుకుందాం: ఎస్పీ

గోడ పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆడపిల్లలను రక్షించుకుందాం వారికి సౌకర్యాలు కల్పిద్దామని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ అన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'ఆడ పిల్లలను బతికించుకుందాం' గోడపత్రికలను మంగళవారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బతుకమ్మలను ఏవిధంగా అయితే మనము బతికించుకుంటున్నామో అదేవిధంగా ఆడపిల్లలను కూడా రక్షించుకోవాలని, ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలను నిర్మూలించాలని, భ్రూణ హత్యలద్వారా ఆడపిల్లలను చంపకుండా చూడాలని, ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలని, సమాజంలో ఆడపిల్లలకు గౌరవాన్ని అందించాలని, వారిని అన్ని రంగాలలో ఎదిగే విధంగా మనం తోడ్పాటునందించాలని తెలిపారు. డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం వారికి చక్కటి భవిష్యత్తును ఇద్దాం రేపటి సమాజానికి తల్లిని, చెల్లిని, స్నేహితురాలని అందిద్దామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్స్ డాక్టర్ దేవిడ్, డాక్టర్ అశోక్‌లు పాల్గొన్నారు.



పీఆర్టీయూ రాష్ట్ర శాఖలో తొర్రూర్‌కు ప్రాధాన్యం

నవతెలంగాణ-తొర్రూర్



హైదరాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్‌లో మంగళవారం టీఎస్ పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావే శంలో తొర్రూర్ ప్రాంతానికి ప్రాధా న్యత దక్కింది. మండలంలో పని చేయుచున్న ఉపాధ్యాయులు అసోసియేట్ అధ్యక్షులుగా దుబ్బాక శ్రీధర్‌రెడ్డి, మద్ది లింగమూర్తి, వెంకట కరుణాకర్‌రెడ్డి, ధరావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శిగా అక్కిరెడ్డి జయపాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమకు రాష్ట్ర శాఖలో అత్యున్నత గౌరవం లభించిందని దీంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యంశాల బోధనతో పాటు ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం వారిని మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకా బద్రి నారాయణ, మిర్యాల సతీష్‌రెడ్డి, తొర్రూర్ మండల శాఖ అధ్యక్షుడు జినుగ విప్లవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం పీఆర్‌టీయూ బాధ్యులు కొల్లూరు అశోక్, జి.శ్రీనివాస్, అలీ, రంజాన్, కె.అశోక్ రెడ్డి, కృష్ణ, సుమన్, తదితరులు అభినందించారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో నలుగురికి చోటు

నవతెలంగాణ-కొత్తగూడ

హైదరాబాద్‌లో పీఆర్‌టీయూ సర్వ సభ్య సమావేశం మంగళవారం ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ శామీర్ పేట్ నందు రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో జరిగిన ఎన్నికల్లో మండలం నుండి నలుగురు ఉపాధ్యాయులకు రాష్ట్ర కార్య వర్గంలో చోటు దక్కింది. పి.దివ్య అసోసియేట్ అధ్యక్షులుగా, ఇ.బాబురావు ఉపాధ్యక్షులుగా, వెంకటేశ్వర్లు కార్యదర్శిగా, పి.రామయ్య కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రయ్య, క్రిష్ణలు మాట్లాడుతూ మండలం నుండి రాష్ట్ర కమిటీలో నలుగురికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజయ్య, మండల కార్యదర్శి పాపయ్య , జిల్లా కార్యదర్శి రామస్వామిలు పాల్గొన్నారు.

హమాలి కూలీ రేట్లు పెంచాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మార్కెట్‌లో పనిచే స్తున్న కూలీ రేట్లు పెంచాలని మార్కె ట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సమ క్షంలో చర్చలు నిర్వహించి ఇరు పక్షాల మధ్యన సానుకూల ఏకాభి ప్రాయం రానందున ఈనెల 15న నిర్వహించాలని వాయిదా వేశారు. ఐఎఫ్‌టీయూ అనుబంధ యూనియన్ సమావేశమై యూనియన్ అధ్యక్షులు సకినాల ఐలయ్య అధ్యక్షతన తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులు సమన్వయంతో తమ రేట్లు సాధించుకోవాలని, ఇప్పటికే కార్మికుల అనైక్యత కారణంగా పెంచుకోవలసిన రేటు గడువు తమ రేట్ల సాధన కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని, మార్కెట్‌లో ప్రధానంగా ఉన్నటువంటి ఐఎఫ్‌టీయూ యూనియన్ కార్మికులుగా ఏవయితే హక్కులడుగుతున్నామో బాధ్యతలను కూడా గుర్తెరగాలని, మార్కెట్‌కు సరుకులు తీసుకు వచ్చిన రైతుల పట్ల ఎలాంటి ఇబ్బందులు గురి చేయకుండా రైతును సజావుగా ఇంటికి పంపించే విధంగా కార్మికులు మెదలాలని, కేసముద్రం మార్కెట్‌కు ఉన్నటువంటి గొప్ప పేరును నిలబెట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బొమ్మగాని వెంకన్న, హమాలి యూనియన్ నాయకులు మిట్టగడుపుల వెంకన్న, బండి రాజు, కూలీ యూనియన్ నాయకులు సకినాల ఐలయ్య, రాధమ్మ, సాంబలక్ష్మి, జాటోత్ మంజుల, ఆంగోతు తారా, దండు ఎలిశమ్మ, అందేసీల, తార, లలిత, ఏమి, ఈరమ్మ శిరీష, పద్మ, నీలమ్మ వసంత, సమ్మక్క, విజయ, రజిత, సుమతి, రంగమ్మ, రుక్కమ్మ, కమిలి, సరస్వతి, కవిత, శిరీష, వెంకన్న, కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

మానుకోట ఎస్వీ టవర్స్ లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని కంకరపాడు లో ఉన్న ఎస్వీ టవర్స్ అపార్టు మెంట్‌లో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అపార్టుమెంట్ మూడవ ఫ్లోర్‌లో 303 పోర్షన్‌లో ఏసీ షార్ట్ స ర్క్యూట్ కావడంతో అగ్ని ప్రమా దం జరిగింది. కురవి మం డలం ఉప్పరపల్లికి చెందిన తల్లాడ మోహన్ రావుకు చెందిన అపార్టుమెంట్‌లో ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జీవిత నాగరాజులు అద్దెకు ఉంటున్నారు. జీవిత ఉదయం పని ముగించుకొని బ్యాంకుకు వెళ్లారు. 11 గంటల ప్రాంతంలో ఏసీలో నుంచి మంటలు వ్యాపించి పోర్షన్ మొత్తం అంటుకున్నాయి. స్థానికులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి ఏపీ 28 వై 9473 ఫైర్ ఇంజన్ వాహనం వచ్చింది.వాహనంతో పాటు ఇద్దరు హోంగార్డులు, ఒక కానిస్టేబుల్ స్థాయి అధికారి మాత్రమే వచ్చారు. ఎస్సై స్థాయి అధికారి రాకపోవడం, వచ్చిన ఫైర్ ఇంజన్ స్టార్ట్ కాకపోవడంతో నీళ్ల పోయలేదు. దీంతో అపార్టుమెంట్ వాసులు, స్థానిక యువత, అపార్ట్ మెంట్ వద్ద ఫైరింగ్ ఇం జన్ కు అడ్డుగా కూర్చుని ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, కౌన్సిలర్ అజయ్ సారథిలు సందర్శించారు. స్థానికులు చిన్న మోటార్లు నీళ్ల బకెట్లతో మంటలు ఆర్పారు. ఈసందర్భంగా ఫైర్ సిబ్బంది పైన అధికారులతో మాట్లాడి కొత్త వాహనం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలపడంతో ధర్నా విరమించారు.



ఝాన్సీరెడ్డి కోలుకోవాలని నాయకుల పూజలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలంలోని వెంకటా పురం గ్రామ ఆదర్శ యూత్ ఆధ్వ ర్యంలో దుర్గ మాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల కుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రెడ్డి ప్రమాదవశాత్తు కాలుకు ఫ్యాక్చర్ కావడంతో హైదరా బాద్ లో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వెంకటాపురం మాజీ సర్పంచ్‌లు చిత్తలూరి కల్పన- శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్య క్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16న సీఎం కప్ టార్చి రిలే కార్యక్రమాలు

నవతెలంగాణ వరంగల్



ఈ నెల 16న సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారా ణి,డీసీపీ రవీందర్, డివైసి సత్య వాణి, జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి మంగళవారం సీఎం కప్ టార్చ్ రిలే సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరుకా వాలని కోరారు. ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పాలత రెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, వరద రాజేశ్వర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ కైలాష్‌యాదవ్ పాల్గొన్నారు.



పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బతుకమ్మ సందడి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. బతు కమ్మ నవరాత్రులను పురస్క రించుకొని మహిళా పోలీస్ సిబ్బంది అధికారులు కుటుంబం సభ్యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా కలిసి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎంపీడీవో శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐకెపి సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, ఈ జీ ఎస్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు లు బతుకమ్మ పాటలతో డ్యాన్సులు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్ కుమార్, ఏపీఎం కష్ణమూర్తి, ఈసి రాజు పాల్గొన్నారు.

నెక్కొండలో శ్రీ మహాలక్ష్మిదేవిగా దర్శనం

నవతెలంగాణ-నెక్కొండ

శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో త్రిపుర రూపిణీగా పూజలందుకుంటున్న దుర్గ అమ్మవారు మంగళవారం శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో ఆరో రోజు షష్టి పర్వదినాన సకల సౌభాగ్యాలను ప్రసాదించే మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులు కొలిచినట్లు ఆలయ అర్చకులు బీవీఎన్ శాస్త్రి తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దర్శనం శుభకరమని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ శాస్త్రి తెలిపారు. పూజా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, న్యాయవాది కొమ్ము రమేష్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొత్తకొండ గణేష్, భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్ అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, కొమ్మారెడ్డి రుక్మిణి రవీందర్‌రెడ్డి, ఐల సరస్వతి విజయ్, శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు కళ్యాణి, అనిత, కిషన్, ధనిష్ట పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతకమ్మ





ఐసిడిఎస్ సిడిపిఓ మల్లీశ్వరి

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ సంస్కతి సాంప్రదాయాలకు ప్రతిబింబం బతకమ్మ సంబరాలని తాడ్వాయి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తాడ్వాయి, గోవిందరావుపేట్ మండలాల అంగన్వాడీ టీచర్లు, మహిళా ఉద్యోగులతో తెలంగాణ అతిపెద్ద పండుగైన బతుకమ్మ సంబరాలను ఆటపాటలతో, నత్యాలతో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాక ప్రపంచ దేశాలలో బతుకమ్మ పర్వదిన వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి, శారద, రజిత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రావణి, జూనియర్ అసిస్టెంట్ శిరీష, అంగన్వాడి టీచర్లు సరోజన, జమున, సమ్మక్క, సరిత, పద్మారాణి, తాడ్వాయి, గోవిందరావుపేట్ మండలాల 95 మంది అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : బతుకమ్మ సంబరాలలో భాగంగా మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం గోవింద రావుపేటలో మహిళా ఉద్యోగులతో బతుకమ్మ సంబరాలు కార్యక్రమం ఎంపీడీవో జి జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా ఉద్యోగులు కోలాటం నత్యాలతో బతుకమ్మ పాటలో పాడుతూ అలరించారు. అనంతరం నీటి కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగుల కే సాయి దుర్గలక్ష్మి, సూపరిండెండెంట్, ఏ ప్రసూన, ఏపీవో ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులు తపాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన క్రీడాకారిణి


నవతెలంగాణ-వరంగల్



జిల్లా కలెక్టర్ ఛాంబర్లో మంగళవారం ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్, పారాలింపిక్స్‌లో కాంస్య పథకం సాధించిన జీవంజి దీప్తి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి క్రీడారంగంలో పథకం సాధించ డానికి తోడ్పడిన గురువు, శిష్యురాలు ఇద్దరు వరంగల్ వాస్తవ్యులే కావడం గర్వకారణం అన్నారు. వరంగల్ జిల్లా వాసులైన వారిరువురూ క్రీడలకు అణిముత్యాలు లాంటి వారు అని, వారు ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ ఓ సత్యవాణి, కైలాష్ యాదవ్ సెక్రటరీ వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసి యేషన్ శ్రీశైలం వరంగల్ జిల్లా కోకో అసోసియేషన్ సెక్రటరీ వరంగల్ జిల్లా క్రికెట్ కోచ్ సుమన్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి అవతారంలో దుర్గామాత





నవ తెలంగాణ గోవిందరావుపేట

శ్రీలక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. శ్రీడింగరి సునీల్చార్యులు అజిత్‌చార్యులు సమక్షంలో అమ్మ వారికి విశేష కుంకుమార్చన అభిషేకం హోమది పూజలు, కడారి గీతాదేవి మహేందర్‌రెడ్డి మహాన్నదానం నిర్వహించారు.

ఏటూరు నాగారం (ఐటీడీఏ) : మండల కేంద్రంలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో శ్రీదుర్గాదేవి శరన్నవ రాత్రులలో భాగంగా ఆరోవ రోజు మంగళవారం అమ్మవారు మహాలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. రూ.6లక్షల32వేల 560ల కరెన్సీనోట్లు, రెండు వేల రూపాయల విదేశీ నోట్లతో అమ్మవారిని ఆలయ కమిటీ సభ్యులు అలంకరించారు. దీంతో గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. ఆలయ అర్చకులు నాగేశ్వరావుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో భవాని స్వాములు, ఆలయ కమిటీ, దుర్గాకమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇదే తరహాలో కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద అమ్మవారిని మహాలక్ష్మిదేవిగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. సాయిబాబా ఆలయం, ముత్యాలమ్మ, క్రాస్‌రోడ్డు వద్ద అమ్మవారు భక్తులకు మహాలక్ష్మీగా దర్శనమిచ్చారు. భవానీ మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు.



బల్దియాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జిడబ్లు ఎంసి ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి.ఈ వేడు కల్లో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్లు పల్లం పద్మ ముష్కమల్ల అరుణ, గుండు చందన పూర్ణచందర్, ఈదురు అరుణ విక్టర్, జన్ను షిబారాణి, బస్వ రాజు శిరీష, దేవర కొండ విజయలక్ష్మి సురేందర్, విజయశ్రీ రాజాఅలీ, పోశాల పద్మ,తూర్పాటి సులోచన, ఆడెపు స్వప్న, బైరాబోయిన ఉమా దామోదర్, బల్దియా సెక్రెటరీ విజయలక్ష్మి, ఉప కమిషనర్ మహిళ ఉద్యోగులు తదిత రులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామం తులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ఏర్పాట్లు పూర్తి

మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో జరిగే సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి అన్నారు.మంగళవారం మేయ ర్ భద్రకాళి చెరువు, హనుమకొండ వడ్డేపల్లి చెరు వు ప్రాంతాలను అధికారులతో కలిసి పర్యటించి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుండు సుధా రాణి మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ఉరుసు రంగసముద్రం, హనుమకొండ వడ్డేపల్లి చెరువు, శివనగర్ బతుకమ్మ కుంట, చిన్న వడ్డేపల్లి చెరువు, కట్టమల్లన్న చెరువు, మెట్టు దర్వాజ, రంగశాయి పేట, బేస్తం చెరువు, గణేష్ నగర్ మంగళమ్మ కుంట, మామునూర్ పెద్దచెరువు, దురుష కుంట ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ చెరువులలో ఉన్న గుర్రపు డెక్కను తొలగించి, ఈ మైదానాలన్నింటిని చదును చేయించి, డస్టను చల్లించినమని అన్నారు.ఈ కార్యక్రమంలో 11 వడివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్, కార్పొరేషన్ ఎస్ఈ రాజయ్య, ఈఈ మహేందర్, డిఈ సారంగం పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com

ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:



గత 40 సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూను అక్టోబర్ 20 న ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)లో విలీనం కానుందని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్‌మాస్ లైన్ కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టీయూ బయ్యారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో విలీన సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడం కోసం, పని గంటలు పెంచడం కోసం కార్పొరేట్ శక్తులను ఆహ్వానిస్తున్నారన్నారు. మన హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య, సభ్యులు బత్తుల ధనంజయ, చిన్నం రమేష్, గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న, బత్తుల కష్ణ, ఎస్కే జానీ, నారాయణరెడ్డి, రవి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

డీఎస్సీ ఫలితాల్లో షాహేదాకు రెండవ ర్యాంకు

నవతెలంగాణ-కురవి



తిర్మలాపురం గ్రామానికి చెందిన ఎండి.హనీఫ్(ఆర్ఎంపీ)-శమా దంపతుల చిన్న కుమార్తె ఎండీ. షాహేదా బేగం కేవలం 8 నెలల వ్యవధి లోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. కష్టపడి ఇష్టంగా ప్రయత్నిస్తే ఏమైనా సాధించవచ్చని షాహేదా నిరూపించారు. మహబూబాబాద్ లోని ట్రైబల్ గురుకులంలో టీజీటీ హిందీగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ హిందీ లో జిల్లా రెండవ ర్యాంకు సాధించారు. సోదరుని నజీమ్ పాషా ప్రోత్సాహంతో భర్త అక్బర్ పాషా సహకారంతోనే విజయం సాధ్యమైందని షాహేదా తెలిపింది. 8 నెలల్లోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు కురవి మండలవాసులు, గ్రామస్థులు, స్నేహితులు, బంధువులు, గురువులు షాహేదాను అభినందించారు.

బాల్య మిత్రుల ఫొటో జ్ఞాపిక అందజేత

131 మంది స్నేహితులకు అందజేసిన సమ్మయ్యగౌడ్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి 1997-98 బ్యాచ్ స్నేహితుల బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్లాస్‌మెంట్స్ అందరూ కలిసి దిగిన ఫోటో ను అధ్యక్షులు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్‌కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ సభ్యుల సమక్షంలో 131 మంది బాల్య మిత్రులకు అందజేశారు. ఈసంఘం 2006లో ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం, తరాలు మారినా చెరిగిపోని అందమైన స్వప్నం స్నేహం, దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం, సారుప్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాల చీకట్లో నీడ లా తోడు గా నిలిచేది స్నేహం, జీవిత చరమాంకం వరకు మనకు అమృత జల్లులు పంచె గొప్ప బంధం స్నేహం.. పదవతరగతి క్లాస్‌మెంట్లందరం జూన్ 23వ తేదీని అందరం బాల్య జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం అనిర్వచనీయమన్నారు. ఉపాధ్యాయులను గౌరవించుకున్న , సత్కరించుకున్న తీరు వారి జీవితంలో తృప్తినిచ్చే మధుర క్షణం. మనమందరం కలివిడితో ఆరోజు గడిపిన రోజు నా జీవితంలో మరిచిపోనన్నారు. మన జ్ఞాపకాన్ని బందించిందే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం, ఆ జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి, గొట్టం లక్ష్మణ్, సభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ ఉపాధ్యాయుడు హరి కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ..

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని లోక్య తండాలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ హరి కుటుంబాన్ని మంగళవారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ ఓదార్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పాంగోత్ సుజాత వెంకన్న , మాజీ ఎంపీటీసీ కేలోత్ వశ్రం, కుమారులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్‌లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీయిఔత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్-నిజామాబాద్-అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈసమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు నరసింహారావు, అలివేలు, కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

కలెక్టర్ అద్వై త్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపం బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్‌లతో కలిసి బతుకమ్మ పండగ ఏర్పాట్లపై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని ఆడపడుచులందరూ, మహిళా ఉద్యోగులు ఈ పండుగలో పాల్గొనాలని తెలిపారు. బుధవారం మధ్యాహ్న 3.30 నిమిషాలకు కలెక్టరేట్ ఆవరణంలో బతుకమ్మ పండుగను నిర్వహించడం జరుగుతుందని అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు ఈకార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మహిళలు, ఆడపిల్లల సంరక్షణ కోసం 10వతేదీన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. (విహెచ్ఎన్) విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత విభాగాల సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో నర్మద, బి డబ్ల్యు ఓ వరలక్ష్మి, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డిహెచ్ఓ మరియన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముల్కనూరు పీహెచ్‌సీలో పారిశుధ్య పనులు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీ హాస్పిటల్ వెనుక భాగంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి దోమల స్వైర్య విహారంతో రోగులు దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని యువజన యూత్ అధ్యక్షులు ఐతనబోయిన నాగరాజు అన్నారు. ముల్కనూరులో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌లో అస్తవ్యస్తంగా ఉన్న పీహెచ్‌సీ హాస్పిటల్ ప్రాంగణాన్ని యువజన యూత్ కమిటీ అధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. వేల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఆయుష్ విభాగం షెడ్లు, మరుగుదోడ్లు శిథిలావస్థకు చేరుకుని నిరుప



యోగంగా ఉన్నాయని అందోళన వ్యక్తం చేశారు. ఈప్రాంతం గుండా పురాతన కాలంలో నిర్మించిన అంజనేయ స్వామి ఆలయం ఉందని, దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కల వలన భక్తులు ఆలయానికి రావాలంటే భయపడుతున్నారని చెప్పారు. ప్రతి వారం డ్రైడే, ఫ్రైడ్ కార్యక్రమం నిర్వహించే వైద్య సిబ్బంది కనీసం హాస్పిటల్ వెనుక ప్రాంగణంలో పరిశుభ్రత పాటించకపోవడం శోచనీయన్నారు. ఎన్నిసార్లు చెప్పినా వైద్యాధి. కారులు, పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్పిటల్ ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. అనంతరం డీఎంహెచ్‌వో మురళీధర్‌కు వినతిపత్రం అంది ంచారు. ఈకార్యక్రమంలో సభ్యులు జె.సుధాకర్, ఏ.రమేష్, సిహెచ్ రాజు, బి.సాయి, బి.సురేష్, డి.అఖిల్, ఉమేష్, రాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గత కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి గృహంలో వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే యశస్వినీఝాన్సీరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రామచంద్రునాయక్ మాట్లాడుతూ ప్రమాదానికి గురైన ఝాన్సీ రెడ్డి క్రమంగా కోలుకుంటున్నారని, 24 గంటలు ఝాన్సీ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య బృందం పర్యవేక్షిస్తుందన్నారు. ఝాన్సీ రెడ్డి మానసికంగా ధృఢంగా ఉన్నారని, మరికొద్ది రోజుల్లో ప్రజాక్షేత్రంలోకి వచ్చి తమ సేవలను కొనసాగిస్తారని తెలిపారు. పరామర్శించిన వారిలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని కళావతి సోమయ్య, జాటోత్ నెహ్రూ నాయక్,



తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్, నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, కల్లూరి కుశాల్, జింజిరాల మనోహర్, పొరుపాటి రామ్మోహన్ రెడ్డి, బొమ్మన బోయిన కుమార్, పాల శ్రీనివాస్, పైండ్ల సోమయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.